తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
08 ఏప్రిల్ 2026
పేజీలు : 8



# మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తా

- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం ❑ సుల్తానాబాద్ పట్టణాన్ని అద్దంలా చేస్తా..!
- ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే తిరిగి ఓట్లు అడగా ❑ నన్ను మున్సిపల్ ఎన్నికల్లో ఆశీర్వదించారు
- మీ రుణం తీర్చుకుంటా ❑ ఇప్పటికే అభివృద్ధి అంటే ఏమిటో చూస్తున్నారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండగా నాకు ఏమి ఇబ్బంది లేదు
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వార్డు సభలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 07(జనంసాక్షి) :** ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వ్యక్తినని, ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే తిరిగి మీ దగ్గరికి ఓటు వేయమని అడగనని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఉద్వేగ భరితంగా మాట్లాడారు. మంగళవారం పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 కార్యాచరణ లో భాగంగా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన10 వ వార్డు సభలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. తదుపరి గర్రెపల్లి పిహెచ్సి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని, లయన్స్ క్లబ్ సహకారంతో ఏర్పాటుచేసిన ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని ఎమ్మెల్యే విజయరమణా రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగా మాయమాటలు చెప్పి మోసం చేసే తత్వం కాదని,రెండుసార్లు నన్ను ఓడించిన నిబద్ధతతో ప్రజాసేవ చేశానని తెలిపారు. గత పాలకులు సుల్తానాబాద్ పట్టణాన్ని భ్రష్ట పట్టించారని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సుల్తానాబాద్ రూపురేఖలు మారాయని తెలిపారు. ఇంకా మూడు సంవత్సరాల కాలంలో మిగతా 4లో



యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో

# మెగా జాబ్ మేళా కీలకం

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,ఏప్రిల్ 07(జనంసాక్షి) :** యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లో మెగా జాబ్ మేళా కీలకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మెగా జాబ్ మేళా నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 99 రోజుల మిగతా 4లో



మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన 9లో
డంప్ యార్డ్ జేఏసీ ,మున్సిపల్ పాలకవర్గం

# ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందేలా పని చేయాలి

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- విద్య, ఆరోగ్యం, రెవెన్యూ సేవల్లో నాణ్యతపై ప్రత్యేక దృష్టి
- జూలపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్



**పెద్దపల్లి/జూలపల్లి, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** జూలపల్లి మండలం లో ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేలా పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జూలపల్లి మండలంలోని తేలుకుంట గ్రామం లోని కేజీబీవీ పాఠశాల, కళాశాల, పెద్దాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్, జూలపల్లి తహసిల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి. హెచ్. సి. )లను ఆకస్మికంగాలి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కేజీబీవీలో విద్యార్థినులతో ముచ్చటించి, విద్యా బోధన, భోజన నాణ్యతపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నాయా అని విచారించగా, ఎటువంటి ఇబ్బందులు లేవని తెలిపారు. పెద్దాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ లో వంటశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వంట సిబ్బంది ఆరోగ్యకరమైన, పోషకాహారంతో కూడిన ఆహారం సిద్ధం చేయాలని ఆదేశించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్యాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. జూలపల్లి తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. భూ భారతి దరఖాస్తులను సమయానికి డిస్పోజ్ చేయాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను స్లాట్ వారీగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు సేవలందించడంలో ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓపీ వివరాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. విధుల్లో సమయపాలన పాటించడం తో ముఖ్యంగా ఓపీ సమయాల్లో వైద్యులు తప్పనిసరిగా హాజరై ఉండాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో కలెక్టర్ సందడి

- విద్యార్థులకు ధైర్యం చెప్పిన జిల్లా అధిపతి
- కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



**బోధన్, ఏప్రిల్ 7 (జనంసాక్షి) :** వర్ని మండలం కోటయ్య క్యాంపులో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. విద్యార్థులకు సిద్ధం చేసిన మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు నిశితంగా పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రత పట్ల ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, బయటి వ్యక్తులను లోనికి అనుమతించకూడదని ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అనంతరం 7వ తరగతి గదిని కలెక్టర్ సందర్శించి, విద్యార్థినులకు పలు ప్రశ్నలు వేస్తూ వారి అభ్యాసన సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన డైరీలు, చాక్లెట్లు, బహుమతులను అందించారు. చక్కగా చదువుకోవాలని, అదే సమయంలో వ్యక్తిగత భద్రత విషయంలో ఏమరుపాటుగా ఉండకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని మిగతా 4లో

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఎక్స్రే కార్యక్రమం



**గంభీరావుపేట ఏప్రిల్ 07 (జనం సాక్షి);**ప్రజాపాలన ప్రగతిప్రణాళిక లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో టీబి ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల ప్రోగ్రాం హైరిస్క్ గ్రామాలలో ఎక్స్రే కార్యక్రమం జిల్లా కలెక్టర్ అగర్వాల్ మరియు జిల్లా వైద్యాధికారిని డాక్టర్ రజిత ఆదేశానుసారం, డాక్టర్ అభినయ్ ఆధ్వర్యంలో ఎక్స్రే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మంగళవారం రోజు 95 మంది హైరిస్క్ వాళ్లకి ఎక్స్రే తీయడం జరిగింది. ఈ కార్యక్రమం లో గంభీరావుపేట సర్పంచ్ మరియు ఉపసర్పంచ్ మరియు రమేష్, టీబి సూపర్వైసర్స్ మహిపాల్, గంగాధర్, టెక్నీషియన్ బాలు, మరియు ఆశా వర్కర్స్ పాల్గొన్నారులింగన్నపేటలో ఆరోగ్య దినోత్సవం.గంభీరావుపేట మండల కేంద్రంలోని లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో డాక్టర్ అభినయ్ సి. హెచ్.ఓ రమేష్ ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది మరియు ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## మఠం పవన్ రాజకీయ కక్ష సాధింపు చర్యలు మానుకో

### ఆర్ఆర్ రియల్ ఎస్టేట్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్



**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 07: (జనం సాక్షి )**ఎనిమిదవ డివిజన్ కార్పొరేటర్ మఠం పవన్ రాజకీయ కక్ష సాధింపుతో ఆర్ఆర్ రియల్ ఎస్టేట్ బిల్డర్స్ అసోసియేషన్ పై పుకార్లు పుట్టిస్తూ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ లకి ఫిర్యాదు చేయడం అత్యంత హేయమైన చర్య అని ఆర్ ఆర్ రియల్ ఎస్టేట్ బిల్డర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ ఆవేదన వ్యక్తం చేశాడు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.... మున్సిపల్ ఎన్నికలలో గెలుపొందిన నిజామాబాద్ సౌత్ డివిజన్ల కార్పొరేటర్లకు సన్మానం చేయాలని సదుద్దేశంతో రియల్ ఎస్టేట్ అసోసియేషన్ భవనము మరమ్మత్తులు జరుగుతుండడం వలన స్థానికంగా ఉన్న వాటర్ ప్లాంట్ లో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఇట్టి వాటర్ ప్లాంట్ డాక్టర్ గ్రూప్ వారు 15 సంవత్సరములు అద్దెకు తీసుకున్నారని ఇంకా ఏడు సంవత్సరాల కాల పరిమితి మిగిలి ఉండగా తాము అనుమతితో ఇట్టి సన్మాన కార్యక్రమం నిర్వహించామని, సన్మాన కార్యక్రమంలో మఠం పవన్ ని కూడా సన్మానించామని కానీ తాను రాజకీయ బురద చల్లడం కోసం వాటర్ ప్లాంట్ ను కబ్జా చేసేందుకే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారని ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్పొరేటర్ గా ఎన్నికై రెండు నెలల పదవీకాలం నడుస్తున్న పవన్ ధనార్జనే ద్యేయంగా అనేక అక్రమాలు చేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నాడని, విజయ్ అనే మధ్యవర్తిని పంపి నూతనంగా భవనాలు నిర్మిస్తున్న పేద మధ్యతరగతి వారిని ముక్కు పిండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మా అసోసియేషన్ లో ఉన్న ఒక సభ్యుడిని బెదిరింపులకు పాల్పడడంతో ఐదవ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, పవన్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. మటన్ పవన్ మా యొక్క అసోసియేషన్ సభ్యులందరికీ బహిరంగంగానే క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో మాకు న్యాయం జరిగే వరకూ పోరాడతామని వారు తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింగరావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**ముస్తాబాద్ ఏప్రిల్ 07 (జనంసాక్షి )**వైద్య ఆరోగ్య 99 రోజుల ప్రజా పలనా ప్రగతి ప్రణాళిక భాగంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం. నినాదంతో జరుపుకోనైనది. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య నాయకులు ఎస్ బాలబ్రహ్మం మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, మనం వ్యక్తి ఆరోగ్యంగా తన జీవనశైల్లో మార్పు అనగా పౌష్టికాహారం, వ్యాయామం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్య సంరక్షణపై దృష్టి పెట్టడం పిల్లల ఆరోగ్యము, గర్భిణీ స్త్రీల ఆరోగ్యము పాటించాలని, ఆరోగ్య సేవలు అందరికీ అందుబాటులో ఉంచడం ఆరోగ్యశాఖ విధుల్లో మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి రక్త పరీక్షలు చేయించుకొని ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవచ్చు. ప్రతిరోజు ఉదయం ఐదు గంటలకు లేచి వ్యాయామం ఎక్సర్సైజ్ చేసినట్టుంటే ఆరోగ్యంగా ఉంటాం. ముఖ్యమైనదిగా ఈ సందర్భంగా తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో రాజ్ కుమార్ మరియు వైద్యాధికారి సాహితి, సిబ్బంది పాల్గొన్నారు. 99 రోజుల ప్రజా పలనా ప్రగతి ప్రణాళిక భాగంగా ఈ రోజు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నినాదంతో జరుపుకోనైనది. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, మనం వ్యక్తి ఆరోగ్యంగా తన జీవనశైల్లో మార్పు అనగా పౌష్టికాహారం, వ్యాయామం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్య సంరక్షణపై దృష్టి పెట్టడం మరియు పిల్లల ఆరోగ్యము, గర్భిణీ స్త్రీల ఆరోగ్యము పాటించాలని, ఆరోగ్య సేవలు అందరికీ అందుబాటులో ఉంచడం ఆరోగ్యశాఖ విధుల్లో ముఖ్యమైనదిగా ఈ సందర్భంగా తెలియజేసినారు.

## హిందూ సమ్మేళన కమిటీ అధ్యక్షులుగా భీమర లక్ష్మణ్ ఎన్నిక

### ఇందుర్తిలో ఈనెల 26న జరిగే హిందూ సమ్మేళన నిర్వహణ కోసం కమిటీ ఏర్పాటు



**చిగురుమామిడి ఏప్రిల్07 (జనంసాక్షి):**ఈనెల 26న ఆదివారం ఇందుర్తి గ్రామంలో నిర్వహించే సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా హిందూ సమ్మేళనం విజయవంతం చేసేందుకు గ్రామంలో మంగళవారం కమిటీని ఏర్పాటు చేశారు.శ్రీహరి హర హిందూ సమ్మేలనసమితిగా ఈ కమిటీకి నామకరణం చేసినట్లు చెప్పారు.కమిటీ అధ్యక్షులుగా భీమర లక్ష్మన్, ఉపాధ్యక్షులుగా దేవునూరు చంద్రయ్య,గట్టు ఎల్లయ్య, కోశాధికారిగా అచ్చ రవీందర్,కార్యదర్శిలుగా గునుకుల మధుసూదన్ రెడ్డి, నడిగొట్టు కిరణ్,ముంజ చంద్రయ్య,కూన సంతోష్, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కంటే శ్రీనివాస్,సిద్దెంకి అనిల్ తదితరులను ఎన్నుకున్నట్లు భీమర లక్ష్మణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఖండ ప్రముఖ్ ఆవుల కుమార్,జిల్లా సేవ ప్రముక్ మొగిలి సంపత్ లు మాట్లాడుతూ హిందూ సమ్మేళన ఆవశ్యకత గురించి వివరించారు.దేశానికి ఆత్మ హిందూ ధర్మం,హిందూ సంస్కృతి,హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరిచి మన దేశాన్ని తిరిగి విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో నేటి పాలకులు ముందు కొనసాగుతున్నారనీ తెలిపారు.ఈ పరిస్థితుల్లో హిందువులు ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను పరిష్కరించుకోవడానికి ఐక్యమత్యంతో ముందు కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసాన్ని,ఐకమత్యాన్ని నింపడం,దేవాలయ వ్యవస్థ పటిష్టం చేయడం,సమాజంలో సామాజిక సమరతను నిర్మాణం చేయడం,కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడం,స్వదేశీ వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించడం,జాతీయ భావాన్ని పెంపొదించడం కోసం హిందూ సమాజం ఐక్యతతో ముందు కొనసాగాలని ఉద్దేశంతో హిందూ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని సమావేశంలో వెల్లడించారు.

## గ్రామీణ ఉచిత ప్రథమ చికిత్స వైద్య సేవల్లో డ్రా శ్రీను



**కథలాపూర్, ఏప్రిల్ 7(జనం సాక్షి )**కథలాపూర్ మండలం లోని భూషణరావుపేట గ్రామంలో గ్రామీణ వైద్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా ఏప్రిల్ 6 న సాయంత్రం భూషణరావుపేటలో 150 మందికి రక్త నమూనాల సేకరణ పరీక్షలు చేయించి బ్లడ్ గ్రూప్ ఐడి కార్డులను అందించారు అవసరమైన వారికి ప్రథమ చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఇప్పటివరకు ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు రక్తదాన శిబిరాలు ఉచిత రక్త నమూనాల సేకరణ శిబిరాలు అందిస్తున్నాడని గ్రామస్తులు అన్నారు.జగిత్యాల జిల్లా బ్లడ్ డోనర్స్ వాట్సాప్ గ్రూప్ ఆర్గనైజర్గా ఐదు రోజులకు ఒకరికి రక్తదానం చేసే డోనర్ లను అందిస్తూ నిండు ప్రాణానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్నాడన్నారు. అనంతరం గ్రామీణ వైద్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం పునస్కరించుకుని ఈ రోజు నుండి నిరుపేదలకు మరియు రక్తదాతలకు తమ క్లినిక్ లో ప్రతి రోజు ఉదయం ఒక గంట సేపు ఉచితముగా ప్రథమ చికిత్స వైద్య సేవలు అందిస్తామన్నారు. ప్రతి వైద్యుడు అందించే వైద్య సేవ చాల గొప్పదని అనారోగ్యంతో ఉన్నవారికి వైద్యులు చేసే సేవ సమాజంలో గొప్పదని అనారోగ్యం బారిన పడిన వారికి నిరంతరం వైద్యం అందిస్తూ వారి ప్రాణాలు కాపాడుతున్నామన్నారు వైద్య వృత్తి అత్యంత పవిత్రమైనదని ఆపదలో వారి ప్రాణాలు కాపాడటానికి మొదటి ప్రాధాన్యత ఇచ్చే వైద్యులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని ఆపదలో ఉన్న రోగులకు వైద్యులు ప్రాణాలు పోస్తూన్నారని నేటి సమాజంలో వైద్యులను దేవుళ్లతో సమానంగా చూస్తున్నారని గౌరవాన్ని నిలబెట్టేందుకు పేదలకు వైద్యం అందించడం వైద్య వృత్తి దేవుడిచ్చిన వరం అనుకోవాలన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



**మంథని, ( జనంసాక్షి ) :** ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పెంచికల్ పేట్ గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ అన్నారు. కమాన్ పూర్ మండలం పెంచికల్ పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 30 ఏళ్లపై బడిన వారికి బీపీ, షుగర్, ఓరల్ క్యాన్సర్ టెస్టులను ఉచితంగా నిర్వహించారన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆమె వెంట ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్, కమాన్ పూర్ మెడికల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి ప్రవళిక, ఏఎన్ఎం మేటిల్డ , ఆశావర్కర్లు, తదితరులు ఉన్నారు.

## సైబర్ నెరాల పై అవగాహన



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 (జనం సాక్షి)**కామారెడ్డి లో జరుగుతున్న కేపీఎల్ వేదికగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.సైబర్ భద్రతపై సూచనలు 1930 హెల్ప్లైన్ వినియోగించాలని సూచించారు .కామారెడ్డి జిల్లాలో నిర్వహిస్తున్న కామారెడ్డి ప్రీమియర్ లీగ్ క్రీడా వేదికగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా టోర్నమెంట్లో పాల్గొంటున్న క్రీడాకారులు మరియు యువతను ఆన్లైన్ మోసాల పట్ల చైతన్యపరచడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు తెలిపారు. జిల్లా సైబర్ క్రైమ్ విభాగం డి4సి ఎస్సై నరేష్ కార్యక్రమాన్ని నిర్వహించి, సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న వినూత్న మరియు ఆధునిక మోసపూరిత పద్ధతుల గురించి ఆటగాళ్లకు వివరించారు.ముఖ్యంగా క్రికెట్ బెట్టింగ్ యాప్లు, ఆన్లైన్ గేమింగ్ స్కామ్లు, ఇన్స్టంట్ లోన్ యాప్ల వల్ల కలిగే ప్రమాదాలు, అలాగే సోషల్ మీడియా మోసాలు, సైబర్ స్టాకింగ్, పార్ట్టైమ్ జాబ్స్ పేరిట జరిగే పెట్టుబడి మోసాలు,డిజిటల్ అరెస్ట్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఏపీకే ఫైల్స్ను డౌన్లోడ్ చేయడం ద్వారా మొబైల్ డేటా చోరీకి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఆన్లైన్ ప్లాట్ఫారమ్లను వినియోగించే ప్రతి వ్యక్తిగత బ్యాంకింగ్ వివరాలు, పాస్వర్డ్లు, ఓటీపీ లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ షేర్ చేయకూడదని స్పష్టం చేశారు. అనుమానాస్పద కాల్స్ లేదా ఆఫర్లకు దూరంగా ఉండటం ద్వారా మోసాలను నివారించవచ్చని తెలిపారు. ఏదైనా సైబర్ మోసం జరిగిన వెంటనే బాధితులు ఆలస్యం చేయకుండా సైబర్ క్రైమ్ హెల్ప్లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా సంబంధిత వెబ్సైట్లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైబర్ క్రైమ్ విభాగం ఎస్సై నరేష్, పీసీ ప్రవీణ్ పాల్గొని క్రీడాకారుల సందేహాలను నివృత్తి చేశారు.

# మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తా

అభివృద్ధి అంటే ఏంటిది అనేది చూపిస్తానని స్పష్టం చేశారు. ఇప్పటికే సుల్తానాబాద్ అభివృద్ధి చూస్తున్నారని, ఇంకా జరిగే అభివృద్ధిని ఊహించలేరని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో నాపై విశ్వాసం ఉంచి అన్ని వార్డులలో మెజార్టీ ఇచ్చారని, మున్సిపల్ ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తిరిగి అసెంబ్లీ ఎన్నికల్లో వస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఉండగా నాకు ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేశారు.రైతు బీమా మాదిరిగా, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి బీమా సదుపాయాన్ని కల్పించేందుకు ప్రభుత్వం గొప్ప కార్యక్రమాన్ని నిర్ణయించిందన్నారు.ఇట్టి పథకాన్ని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి దినోత్సవం అయినటువంటి జూన్ 2న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభిస్తారని చెప్పారు. రానున్న రోజుల్లో విద్యార్థులకు ప్రభుత్వ బడులలో చదివే, విద్యార్థులకు అల్పాహారం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సమకూర్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోందని చెప్పారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. అభివృద్ధి విషయంలో సుల్తానాబాద్ పట్టణాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. రానున్న శాసనసభ ఎన్నికల నాటికి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి తీరుతానని, ప్రజల ఆశీస్సులతో తాను ఆ ధీమా తో పనిచేస్తున్నట్టు చెప్పారు. సుల్తానాబాద్ పట్టణాన్ని అద్దంలాగా తయారు చేస్తానని స్పష్టం చేశారు. ఇప్పటికే సుల్తానాబాద్ పట్టణంలో కోట్లాది రూపాయలతో రోడ్ల విస్తరణ, ఆధునికరణ చేసి అందంగా తీర్చిదిద్దినట్టు చెప్పారు. అంబేద్కర్ విగ్రహం నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు ఆధునికరించిన బీటీ రోడ్డు, డివైడర్, సెంట్రల్ లైటింగ్ ను త్వరలోనే ప్రారంభిస్తానని చెప్పారు. మరి కొద్ది రోజుల్లో అర్హులైన వారి అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్టు చెప్పారు.సుల్తానాబాద్ పట్టణంలో చాలామంది ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు పనులు ప్రారంభించలేదని, ఈ దిశగా అధికారులు అవసరమైన ప్రయత్నాలు చేయటం లేదని ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక మున్సిపల్ కమిషనర్ వెంటనే రివ్యూ చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కౌన్సిలర్లు చింతల రాజు, గరిగే శోభారాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, తహసిల్దార్ ఎండి బషీరుద్దీన్, ఎంపీడీవో దివ్యదర్శనరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్



కాంగ్రెస్,నేత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయకు ధన నాయక్ దామోదర్ రావు, రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న,హౌసింగ్ డిఈఈ, ఏఈ, గర్రెపల్లి పిహెచ్ సీ డాక్టర్ , సిబ్బంది, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, మాటేటి సంజీవ్, మాటేటి శ్రీనివాస్,జూపల్లి తిరుమలరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత ఆధ్వర్యంలో ఘనంగా గజమాలతో సత్కరించి తలపాగా ధరించారు. రెండవ ఏఎన్ఎంలు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావును శాలువతో ఘనంగా సత్కరించారు. సమస్యలను సీఎంతో మాట్లాడి పరిష్కారం చేయాలని తమను రెగ్యులర్ చేయాలని వినతిపత్రం అందజేశారు. చాలీచాలని వేతనాలతో 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు.రెండవ ఏఎన్ఎంలు శారద, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



# కేజీబీవీలో కలెక్టర్ సందడి

జాగ్రత్తలు సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన ఫర్నీచర్ కేటాయిస్తామని అన్నారు. వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ విద్యాలయానికి నూతన భవనం మంజూరైనందున వెంటనే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నూతన భవన నిర్మాణం కోసం ఎంపిక చేసిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దార్ సాయిలు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ సరస్వతి తదితరులు ఉన్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మెగా జాబ్ మేళా కీలకం: కలెక్టర్

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా మెగా జాబ్ మేళాలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి టాస్క్, (డీ ట్) జిల్లా ఉపాధి కార్యాలయ అధికారులు సమన్వయంతో పని చేసి జాబ్ మేళాలను నిర్వహించాలని సూచించారు.మే 1 నుండి 13 వరకు ఉమ్మడి జిల్లాల ప్రధాన కేంద్రాలలో జాబ్ మేళాలను నిర్వహించాలని, మే 14 నుండి 24 వరకు ఇతర ప్రాంతాలలో మెగా జాబ్ మేళాలను నిర్వహించాలని తెలిపారు. మే 25 లేదా 26 తేదీలలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను కలెక్టర్ లేదా ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేయాలని పేర్కొన్నారు.పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమం నిర్వహణ స్థలం, పాల్గొనే సంస్థల సంఖ్య, కల్పించనున్న ఉద్యోగ అవకాశాలు, అభ్యర్థుల సౌకర్యాలు వంటి ప్రతి అంశాన్ని సూక్ష్మంగా ప్రణాళిక చేయాలని సూచించారు.టాస్క్, ఇతర శిక్షణ కేంద్రాల ద్వారా నిరుద్యోగ యువతకు సరైన శిక్షణ అందించి, జాబ్ మేళాలో పాల్గొనేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించాలని తెలిపారు. మంచి ఉపాధి అవకాశాలను పొందేందుకు యువతను సిద్ధం చేయడం ముఖ్యమని పేర్కొన్నారు.యువత టాస్క్ వంటి సదుపాయాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని సూచించారు. అలాగే జిల్లా లోని అన్ని డిగ్రీ, ప్రొఫెషనల్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమన్వయ సమావేశం నిర్వహించాలని సూచించారు. ప్రస్తుత విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులను కూడా సంప్రదించి, జాబ్ మేళా ద్వారా లభించే ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని, అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి ,తిరుపతిరావు జిల్లా పరిశ్రమల అధికారి, కీర్తి కాంత్, టాస్క్ సెంటర్ అధికారి కౌసల్య, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### రసాయన శాస్త్రంలో సూక్ష్మ అధ్యయనంపై

# రెండు రోజుల కార్యశాల ?

## విద్యార్థుల్లో పరిశోధనలపై ఆసక్తి పెంపు




**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 7 ( జనంసాక్షి)** స్థానిక ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "అణువుల స్పెక్ట్రా మరియు నానో మెటీరియల్స్ సూక్ష్మ అధ్యయన విశ్లేషణ" అంశంపై రెండు రోజుల కార్యశాల ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఉమేష్ కుమార్ మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. రామకృష్ణ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అణువుల నిర్మాణంపై అవగాహన పెంపు ద్వారా తెలియని సమ్మేళనాల నిర్మాణాన్ని గుర్తించడం, సమూహాలలోని అణువుల సంఖ్యను విశ్లేషించడం, అలాగే మలినాలు మరియు సంబంధం లేని అణువులను గుర్తించడం వంటి అంశాల్లో స్పెక్ట్రా విశ్లేషణ ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఆధునిక శాస్త్రంలో నానో మెటీరియల్స్ పరిశోధనకు పెరుగుతున్న ప్రాముఖ్యతను వివరించి, యువత ప్రయోగాలు మరియు పరిశోధనల వైపు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ జి. విజయలక్ష్మి, శాతవాహన యూనివర్సిటీకి చెందిన డాక్టర్ ఎం. సరసిజ, డాక్టర్ ఆర్. మధు పాల్గొని స్పెక్ట్రోస్కోపీ మరియు నానో సాంకేతికతపై విస్తృతంగా ఉపన్యాసాలు అందించారు. విద్యార్థులకు ప్రాక్టికల్ అవగాహన కల్పిస్తూ వివిధ విశ్లేషణ పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగాధిపతి మేజర్ ఆర్. సంజీవ్, అధ్యాపకులు టీ. కరుణాకర్, డాక్టర్ ఏ. శంకరయ్య, పి. రాజేష్, డాక్టర్ కే. సునీత, ఐ. గోపి మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.100 డేస్ ఇనిషియేటివ్ కార్యక్రమంలో భాగంగా డిగ్రీ విద్యార్థుల్లో చదువులపై ఆసక్తి పెంపుతో పాటు రసాయన శాస్త్ర పరిశోధనలపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యశాలను నిర్వహించినట్లు విభాగాధిపతి మేజర్ ఆర్. సంజీవ్ తెలిపారు.

# పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరికి అందించాలి

## కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య



**మంథని, ( జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల భాగంగా మంగళవారం అంగన్వాడీ సెంటర్ లో చిన్నారుల తల్లిదండ్రులకు బాలమృతం, కోడిగుడ్లు బలహీనంగా ఉన్న చిన్నారులకు బాలమృతం ప్లస్ ప్యాకెట్లను మంగళవారం గ్రామ సర్పంచి గుడిసె గట్టయ్య యాదవ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి చిన్నారులను జీరో నుంచి ఐదు సంవత్సరాల వరకు ఇక్కడే ఉంచాలని ప్రభుత్వం ఇచ్చే ఫుడ్డు తినడం వల్ల చిన్నారులు బలంగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామగిరి సంపత్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మధుకర్, అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి, ఆయాలు సునీత, లింగమ్మ, గ్రామస్తులు జంగిలి శ్రీనివాస్, ఉడుత శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సభ్యత్వ విస్తరణతో సిపిఐ బలోపేతం

## ప్రజా సమస్యలపై పోరాటాలకు పంజాల శ్రీనివాస్ పిలుపు



**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 7 ( జనంసాక్షి)** సిపిఐ సభ్యత్వాన్ని పూర్తి చేసి పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టపరచడంతో పాటు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ఏడాది పునరుద్ధరించే పార్టీ సభ్యత్వాన్ని జిల్లాలో విస్తృతంగా చేర్పించాలని సూచించారు. సభ్యత్వ విస్తరణతో పాటు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించడం, పార్టీ సైద్ధాంతిక అవగాహనను పెంపొందించడం ద్వారా నూతన సభ్యులను ఆకర్షించాలని తెలిపారు. పార్టీని బలోపేతం చేయడానికి నాయకత్వం క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని, ప్రజా సంఘాల నిర్మాణానికి సహకరించి వాటిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు మరియు ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తీసుకురావాలని సిపిఐ శ్రేణులకు సూచించారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి, కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, బత్తుల బాబు, కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, నాగెల్లి లక్ష్మారెడ్డి, పిట్టల సమ్మయ్య, న్యాలపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లాలో గృహ జాబితా బ్లాకుల స్పష్టతపై సమీక్ష సమావేశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లాలో ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి జిల్లా కలెక్టర్ గృహ జాబితా బ్లాకు సృష్టి పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న హెచ్ ఎల్ బి ల తయారీ పనుల ప్రగతిని సమగ్రంగా పరిశీలించారు. సమావేశంలో కలెక్టర్ సెన్సస్ క్లర్కులు సాంకేతిక సహాయకులకు కీలక సూచనలు చేశారు. గృహ జాబితా బ్లాకుల సృష్టిలో ఖచ్చితత్వం, సమగ్రత పాటించాలన్నారు. ప్రతి ఎణ్యూమరేటర్‌కు సమానంగా పని పంపిణీ జరగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పనిలో ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, డి.వి. రమణ, శివకుమార్, స్టాటిస్టికల్ అధికారి, సెన్సస్ సూపరింటెండెంట్ అనిల్ పాల్గొన్నారు.

## నేడు సురక్షిత మాతృత్వం పై వర్క్ షాప్

### జాయింట్ కలెక్టర్ మధు మోహన్






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 (జనంసాక్షి)**
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరోగ్య వారోత్సవం సందర్భంగా నేడు ఉదయం 10:30 గంటలకు, ఐ డి ఈ ఓ సి కలెక్టరేట్, కామారెడ్డి లో సురక్షిత మాతృత్వం మరియు పి సి పి ఎన్ డి టి చట్టం పై వర్క్‌షాప్ నిర్వహించడానికి నిర్ణయించబడిందని జాయింట్ కలెక్టర్ మధు మోహన్ అన్నారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని. కార్యక్రమంలో హాజరు కావడానికి పోలీస్ శాఖ, విద్యాశాఖ, వైద్యశాఖ, టి డి డబ్ల్యు సిబ్బంది, మెప్మా సిబ్బంది ఎస్ ఎస్ జి అధికారులు, సభ్యులు మెడికల్ కాలేజ్ విద్యార్థులు, ప్రైవేట్ హాస్పిటల్, స్కానింగ్ సెంటర్ల ప్రతినిధులు,ఐఎంఏ అధ్యక్షులు, కార్యదర్శులు,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్లు, కార్యదర్శులు. లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్, అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు గైనకాలజిస్టులు, ఎన్జీవో సభ్యులు, సఖి స్వచ్ఛంద సంస్థ సభ్యులు హాజరవుతారని డి ఎమ్ అండ్ హచ్ ఒ డాక్టర్ డి రవీందర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.

### ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ ను కలిసిన

## కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడుచింతల శ్యాంసుందర్ రెడ్డి



**వీణవంక ఏప్రిల్ 7 (జనంసాక్షి)**
వీణవంక తెలంగాణ ప్రభుత్వ విప్,ఎంఎల్సీ డా. బల్మూర్ వెంకట్ ను వీణవంక కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చింతల శ్యాంసుందర్ రెడ్డి హైదరాబాద్ లో వారి నివాసంలో మంగళ వారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి,వారికి అపరభద్రద్రి గా ప్రసిద్ధి పొందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం సందర్భంగా ఇవ్వబడిన తలంబ్రాలు,తీర్థ ప్రసాదాలు స్వామి వారి చిత్రపటం బల్మూర్ వెంకట్ ను అందజేశారు. అనంతరం వీణవంక మాజీ మండల అధ్యక్షుడు చింతల శ్యాంసుందర్ రెడ్డి,ఘనంగా శాలువాతో సన్మానించారు.వారి వెంట యువజన నాయకులు రంజిత్ రెడ్డి రెడ్డి,అనిల్ రెడ్డి,బాబాజీ,నాగరాజు,మడ్డి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

### సి.ఇ.ఐ.ఆర్ సాంకేతికతతో

## పోగొట్టుకున్న మొబైల్ రికవరీ

### యజమానికి అప్పగించిన కరీంనగర్ రూరల్ పోలీసులు




**కరీంనగర్ క్రైమ్ ఏప్రిల్ 6(జనంసాక్షి):** బొమ్మకల్ గ్రామానికి చెందిన ఇఫ్తేఖర్ అహ్మద్ తన వివో మొబైల్ ఫోన్‌ను మార్చి 1వ తేదీన అనుకోకుండా కోల్పోయారు. ఈ విషయమై వెంటనే కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అయిన సి.ఇ.ఐ.ఆర్ సిస్టమ్‌ను ఉపయోగించి ఫోన్ ట్రేసింగ్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ క్రమంలో, పోగొట్టుకున్న ఫోన్ ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి ఆదేశాల మేరకు కానిస్టేబుల్ విశ్వతేజ ప్రత్యేక చర్యలు తీసుకుని, సంబంధిత ప్రాంతానికి వెళ్లి ఫోన్‌ను విజయవంతంగా రికవరీ చేశారు. మంగళవారం నాడు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి రికవరీ చేసిన ఫోన్‌ను అసలు యజమాని ఇఫ్తేఖర్ అహ్మద్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఫోన్ తిరిగి లభించినందుకు ఇఫ్తేఖర్ అహ్మద్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంఘటన ద్వారా ప్రజలు తమ విలువైన వస్తువులు పోగొట్టుకున్నప్పుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయడం ద్వారా తిరిగి పొందే అవకాశాలు ఉన్నాయని పోలీసులు తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో నేరాల నియంత్రణలో పోలీసులు మరింత సమర్థవంతంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

### సేవే జీవితం - విద్యే ఆయుధం

# ముగిసిన శతకం




- పేద విద్యార్థుల భవిష్యత్తుకై అంకిత భావంతో సేవలందించిన జాకీర్ హుస్సేన్‌కు భావోద్వేగ నివాళులు
- ప్రియమైన గురువును కోల్పోయి కన్నీటిలో విద్యార్థులు,ఉపాధ్యాయులు

**నిజామాబాద్ సిటీ ఏప్రిల్ 07(జనంసాక్షి):**
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండల కేంద్రంలో ఉన్న కిడ్స్ పార్క్ పాఠశాలలో విషాద వాతావరణం పాఠశాల కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు,సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నెల రోజుల క్రితం అనారోగ్యంతో కన్నుమూసిన ఆయన సేవలను స్మరించుకుంటూ పాఠశాల హెడ్మాస్టర్ ఆసిఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేసిన గురువును కోల్పోవడం పాఠశాల కుటుంబానికి తీరని లోటుగా మారిందనీ కన్నీరు మున్నీరు అయ్యారు.

**జాఖీర్ బాల్యం**
తాళ్ల రామడుగు గ్రామానికి చెందిన జాకీర్ హుస్సేన్ సాధారణ కుటుంబంలో జన్మించారు. కుటుంబంలో పెద్ద కుమారుడిగా చిన్ననాటి నుంచే బాధ్యతలను అర్థం చేసుకుంటూ పెరిగారు. చదువుపై ఆసక్తి కలిగిన ఆయన గడ్కోల్ గ్రామంలో ఎస్ఎస్‌సీ విద్యను అభ్యసించి క్లాస్ ఫస్ట్‌గా ఉత్తీర్ణత సాధించారు. 2011 సంవత్సరంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన తండ్రి మరణించడం కుటుంబానికి పెద్ద దెబ్బగా మారింది. ఆ తర్వాత కుటుంబ బాధ్యతలన్నీ ఆయన భుజాలపై పడ్డాయి. ఇద్దరు తమ్ముళ్లకు పెద్ద అన్నగా అండగా నిలిచి కుటుంబాన్ని ముందుకు నడిపించారు. కష్టాలను ఎదుర్కొంటూనే చదువు కొనసాగించడం ఆయన పట్టుదలకు నిదర్శనం.




**విద్యాభ్యాసం - ఉపాధ్యాయ జీవిత ప్రారంభం**
సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా ఎదగాలనే లక్ష్యంతో హిందీ పండిత్ విద్యను అభ్యసించారు. ఉపాధ్యాయ వృత్తిని సేవగా భావించిన ఆయన రామడుగు పాఠశాలలో ఐదు సంవత్సరాల పాటు పనిచేశారు. అక్కడ విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు జీవన విలువలు, క్రమశిక్షణ, మంచి నడవడికను బోధించారు. తర్వాత ధర్పల్లి ప్రాంతంలోని ఒక ప్రైవేట్ పాఠశాలలో చేరి దాదాపు పదేళ్ల పాటు సేవలందించారు. విద్యార్థులపై ప్రేమ, అంకితభావంతో మంచి ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందారు.

**స్వప్నంగా పుట్టిన పాఠశాల**
పేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సంకల్పించిన జాకీర్ హుస్సేన్ 2019లో సిరికొండ మండల కేంద్రంలో కిడ్స్ పార్క్ పాఠశాలను స్థాపించారు. ప్రారంభ సంవత్సరంలోనే కరోనా మహమ్మారి కారణంగా లాక్‌డౌన్ విధించడంతో పాఠశాల నిర్వహణలో తీవ్ర ఇబ్బందులు ఎదురైనా ఆయన వెనుకడుగు వేయలేదు. ఎన్నో ఆర్థిక సమస్యలు వచ్చినప్పటికీ పాఠశాలను నిలబెట్టారు.

**పేద విద్యార్థులకు పాఠశాలలో ఉచిత విద్య**
విద్య అందరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో సిరికొండ మండల పరిసర గ్రామాల పేద విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్లు కల్పించారు. పాఠశాల ప్రారంభం నుంచి ఆయన మరణించే వరకు దాదాపు 30 మంది విద్యార్థులకు పూర్తిగా ఉచిత విద్యను అందించారు. ఫీజులు చెల్లించలేని కుటుంబాలకు సహాయం చేస్తూ పిల్లల చదువు ఆగకుండా చూసుకున్నారు. కొంతమందికి పుస్తకాలు, యూనిఫామ్‌లు కూడా అందించి విద్యా సేవను కొనసాగించారు.

**వ్యక్తిత్వం - సేవే లక్ష్యం**
జాకీర్ హుస్సేన్ కేవలం పాఠశాల నిర్వా హకుడు మాత్రమే కాదు, విద్యార్థులకు మార్గ దర్శకుడు. వినయం, సేవాభావం, క్రమశిక్షణ ఆయన వ్యక్తిత్వానికి ప్రతిబింబం. విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో నిరంతరం కృషి చేశారు. ఆయనతో పరిచయం ఉన్న ప్రతి ఒక్కరి హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు.

**తీరని లోటు**
అనుకోకుండా అనారోగ్యం బారిన పడి గత నెలలో ఆయన మరణించడం విద్యారంగానికి తీరని లోటుగా మారింది. నివాళి కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ, "జాకీర్ హుస్సేన్ గారు చూపిన మార్గంలోనే పాఠశాలను ముందుకు తీసుకెళ్తాం" అని తెలిపారు. సేవా తపనతో జీవించి, అనేక పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆయన జ్ఞాపకాలు ఎప్పటికీ చెరిగిపోనివే. విద్యను సేవగా భావించిన ఆ మహానుభావుని జీవితం తరతరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. ఆయన పవిత్ర ఆత్మకు భగవంతుడు విశ్రాంతిని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుందాం.

# మధ్యవర్తులను నమ్మవద్దు - ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కారం

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ప్రజావాణి ద్వారా నేరుగా సమస్యల పరిష్కారం
- బుధవారం నుండి శుక్రవారం
- మధ్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కలెక్టర్ ను కలిసే అవకాశం

**పెద్దపల్లి, ఏప్రిల్ 07(జనంసాక్షి) :**
ప్రజల సమస్యల పరిష్కారానికి ఎటువంటి మధ్యవర్తులు అవసరం లేదని లిజిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్షలి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు సేవలు అందించే పేరుతో కొంతమంది మధ్యవర్తులు మోసాలకు పాల్పడుతున్నట్లు గమనించామని పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కొందరు వ్యక్తులు భూ భారతి సమస్యలు పరిష్కరిస్తామని, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు వంటి ప్రభుత్వ పథకాలలో ఎంపిక చేస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. ఇలాంటి వ్యక్తులకు ఎటువంటి అధికారిక గుర్తింపు లేదని, వారు ప్రజలను మోసం చేస్తున్నారని స్పష్టం చేశారు.ఎవరైనా సమస్య పరిష్కారం పేరుతో డబ్బులు డిమాండ్ చేస్తే ఒక్క పైసా కూడా ఇవ్వవద్దని ప్రజలకు సూచించారు. అలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.ప్రజలు తమ సమస్యలను ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో నేరుగా జిల్లా కలెక్టర్ లేదా ఉన్నతాధికారులకు తెలియజేయవచ్చని తెలిపారు. అలాగే బుధవారం నుండి శుక్రవారం



వరకు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కలెక్టర్ ప్రజలను కలుసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ సమయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మధ్యవర్తులను నమ్మి డబ్బులు కోల్పోకుండా జాగ్రత్తగా ఉండాలని జిల్లా ప్రజలకు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఆరోపణలు అవాస్తవం స్పందించిన భార్యాభర్తలు

- తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం
- పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరిక

**పెద్దపల్లి,ఏప్రిల్ 07(జనంసాక్షి) :**
పెద్దపల్లిలో ఇటీవల తమపై జరుగుతున్న ఆరోపణలు, బ్యానర్లలో చేసిన ప్రచారం పూర్తిగా అవాస్తవమని తోడేటి బాపు, సంధ్య తెలిపారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు చేస్తూ తమ కుటుంబ ప్రతిష్టను దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు.డబ్బుల వ్యవహారంలో కూడా ఒకసారి రూ.34 లక్షలు, మరోసారి రూ.43 లక్షలు అంటూ భిన్నంగా మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. మమ్మల్ని, మా కుటుంబాన్ని చెడుగా చూపించేందుకు ఇలా దిగజారి తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రియల్ ఎస్టేట్, బంగారం స్కీమ్ పేరుతో మోసం చేశామన్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని ఖండించారు. తమ వద్ద అన్ని సాక్ష్యాధారాలు ఉన్నాయని, నిజాన్ని బయటపెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.మా పరువు తీసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తోడేటి బాబు, సంధ్య కోరారు. అసత్య ప్రచారం కొనసాగిస్తే పరువు నష్టం దావా వేయడమే కాకుండా, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.అలాగే వారు చేసిన తప్పుకు తమ కుటుంబానికి అందరి ముందు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ మేరకు ఒద్దం చిన్నయ్య, ఒద్దం స్వరూప, కట్ల సరిత, జానకీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# చాత్రాజ్ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సుల్తానాబాద్,ఏప్రిల్ 07(జనంసాక్షి) :**
భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలంలోని కొ దుపాక గ్రామంలో బిజెపి మండల కార్యదర్శి సట్టు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా. జరిగాయి. ఈ కార్యక్రమానికి బిజెపి ఓబీసీ మోర్చా పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చాతరాజు రమేష్ ముఖ్యఅతిథిగా, హాజరయ్యారు. ఈ సందర్భంగా, చాత్రాజ్ రమేష్ మాట్లాడుతూ, భారతీయ జన సంఘం నుంచి 1980లో ఏప్రిల్ ఆరవ తేదీన అటల్ బిహారి వాజ్పేయి అద్వాని ల సారథ్యంలో భారతీయ జన సంఘం భారతీయ జనతా పార్టీగా ఆవిర్భవించిందన్నారు. నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ప్రపంచంలో అగ్రస్థానంలో ఈరోజు భారతదేశా న్ని ఉంచారని, ప్రపంచ దేశాలన్నీ కూడా ఈరోజు భారతదేశం వైపు చూస్తూన్నాయని, అనేక దేశాల మధ్య గొడవలు కలహాలు అనేక సమస్యలు అనేక మరణాలు అల్ల కొల్లాలని జరుగుతూ, ఉంటే ఒక్క భారతదేశం మాత్రమే సుభిక్షంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు చాతరాజు అజయ్,బిజెపి మండల ఉపాధ్యక్షులు భుసనవేణి మనోహర్ గౌడ్,సట్టు మహేందర్,చాతరాజు వెంకటేష్,మామిడి రాజు, రాచకొండ కొండయ్య,చాతరాజు బాలాజీ,రాచకొండ సదయ్య, భర్తని తిరుపతి,దూలం తిరుపతి,సట్టు నరేష్, రామస్వామి, చాతరాజు అన్వేష్,చాతరాజు వాసు,మధు రాజేష్,పాల్గొన్నారు.

# ఈ నెల 26నుంచి 27వరకు రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు

- జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్



**పెద్దపల్లి,ఏప్రిల్ 07(జనంసాక్షి) :**
తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను నాలుగో తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు ఈ నెల 26 నుండి 27 వరకు మేడ్చల్ జిల్లాలోని హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్ నందు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ. సురేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులు ఏప్రిల్ 26 మధ్యాహ్నం 1:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల లోపు హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, ఆధార్ కార్డు, పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, పాఠశాల నుండి 3వ తరగతి స్టడీ సర్టిఫికేట్, 3వ తరగతి ప్రోగ్రెస్ కార్డు, కుల ధృవీకరణ పత్రం (ఒరిజినల్ , 4 సెట్ల జిరాక్స్ కాపీలు), 5 పాస్పోర్ట్ సైజ్ కలర్ ఫోటోలు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.పెద్దపల్లి జిల్లా నుంచి కొమ్మ శ్రేనిక (జూలపల్లి), తంగెళ్ల శ్రీహిత (సుల్తానాబాద్), గోపతి అనన్య (ఓదెల), చెర్ల ఆకాంక్ష (పెద్దపల్లి), ఏదుల్ల ప్రజ్వల్ (ధర్మారం), కుక్కల శివ కేశవ (పెద్దపల్లి), కత్తెరమల్ల శ్రేనిక్ (అంతర్గాం) పాటిబండ్ల వికుల్ (రామగుండం), ఆరెల్లి హిమాన్షు (గోదావరిఖని), మనుబోతుల విరాజ్ చంద్ర (మంథని), చింతముల్ల సిద్ధార్థ్ (జూలపల్లి) విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, ఇతర వివరాల కోసం 9989090097 ,9963960063 నంబర్ల లో సంప్రదించవచ్చని,క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వడదెబ్బతో ఒకరి మృతి



**సుల్తానాబాద్,ఏప్రిల్ 07(జనంసాక్షి) :**
మండలంలోని దుబ్బపల్లి గ్రామానికి చెందిన కల్వల రవి (49) అనే వ్యక్తి వడదెబ్బతో మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. కూలి పనికి వెళ్లి ఇంటికి రాకుండా ఓ దేవాలయం వద్ద పడుకొని తెల్లవారుజాము వరకు అక్కడే ఉండడంతో బంధువులు చూసేసరికి రవి మూర్ఛ పోయి పడి ఉన్నాడు. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా రవి మృతి చెందినట్లు తెలిపారని బంధువులు స్పష్టం చేశారు.

# అంతటి పుష్పలతకు ఘన సన్మానం



**సుల్తానాబాద్,ఏప్రిల్ 07 (జనంసాక్షి) :**
మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలతకు మంగళవారం రెండవ ఏఎన్ఎం రమాదేవి ఘన సన్మానం చేశారు. మంగళవారం స్థానిక రిక్రియేషన్ క్లబ్లో ప్రజాప్రాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వార్డు సభ నిర్వహించగా నూతనంగా మున్సిపల్ వైస్,చైర్ పర్సన్ గా ఎన్నికైన ఇంతటి పుష్పలతను రమాదేవి శా ఘనంగా సన్మానించారు.

# ఉద్యోగిభద్రతకే ప్రథమ ప్రాధాన్యం

## - ఎన్పీడీసీఎల్ ఏ ఈ దివ్య



**కోనరావుపేట(జనంసాక్షి):**
విద్యుత్ రంగంలో పనిచేసే ప్రతి ఉద్యోగి భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని ఏ ఈ దివ్య పేర్కొన్నారు. ఎన్పీడీసీఎల్ వేములవాడ సర్కిల్ పరిధిలో మండలంలోని ధర్మారం గ్రామంలో మంగళవారం పొలంబాట-ప్రజాబాట కార్యక్రమములో పాల్గొన్నారు. విద్యుత్ భద్రత, వినియోగదారుల సేవలు, వ్యవస్థ మెరుగుదలపై అవగాహన కల్పించారు. క్షేత్ర స్థాయిలో రైతులకు ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ వైకుంఠం ,లైన్ మెన్ శ్రీనివాస్ అసిస్టెంట్ హెల్పర్ రామస్వామి శ్రీకాంత్ శ్రవణ్ లు రైతులు పాల్గొన్నారు.

# గోల్డ్ మెడల్ సాధించిన క్రీడకారున్ని సన్మానించిన జీఎం

**యైటింక్లయిన్ కాలనీ ఏఫ్రిల్ 07 (జనంసాక్షి) :**
సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టులో సీనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న బొమ్మెన సంజీవ్ యాదవ్ మహానది కోల్ ఫీల్డ్ బిలాస్పూర్లో 2026 మార్చి15 నుండి 17 తేదిల్లో జరిగిన క్రీడా పోటీల్లో మెన్స్ సింగిల్స్ విభాగంలో సిఎంపిడిఐ జార్ఖండ్తో జరిగిన హోరాహోరి ఫైనల్స్లో ఘన విజయం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. లాన్ టెన్నిస్ మెన్స్ సింగిల్స్లో గోల్డ్ మెడల్ సాధించడం సింగరేణి చరిత్రలో ఇదే ప్రథమం కావడం విశేషం. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆర్జీ- 2 జీఎం బండి వెంకటయ్య కోల్ ఇండియా స్థాయిలో సింగరేణి కీర్తి ప్రతిష్టలను నిలబెట్టినందుకు హర్షం వ్యక్తం చేస్తు శాలువాతో సన్మానం చేసి బహుమతి అందజేసి అభినందించారు. ఆనంతరం క్రీడాకారున్ని ఎస్ఓటుజిఎం మాలోతు రాముడు, ఏజీఎం(ప) అరవిందే రావు, ఎజియం సుజన్ మెహ్రా, డీజిఎం వెంకటరాంరెడ్డి, డివైపిఎం వేణుగోపాల్, స్పోర్ట్స్ సూపర్వైజర్ నరేందర్ రెడ్డి, కార్యాలయ అధికారులు ఉద్యోగులు క్రీడాకారులు అభినందనలు తెలిపారు.



# అంబేద్కర్ జయంతిపై సమీక్షా సమావేశం



**యైటింక్లయిన్ కాలనీ ఏఫ్రిల్ 07 (జనంసాక్షి) :**
ఈ నెల 14న భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు అధికారులకు సూచించారు. ఆర్జీ-2 ఏరియా జిఎం చాంబర్లో అధికారులు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘలాతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించాల్సిన ఆయా కార్యక్రమాలపై అధికారులు, నాయకులతో చర్చించారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించే జయంతి వేడుకల్లో అధిక సంఖ్యలో కార్మికులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏజియం (ప) పి. అరవింద్ రావు, ఏజీఎం సుజన్ మెహ్రా, ఏరియా సేఫ్టి అధికారి సంతోష్ కుమార్, డివైఎస్ఈ (సివిల్) వినయ్ సాగర్, నాయకులు శనిగరం పోచయ్య ఎన్ తిరుపతి. బొక్కల శ్రీనివాస్ ఎల్. తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు సమాచారం లేకుండా విధుల్లోంచి తొలగిస్తారా?

**ఆసుపత్రి ముందు కార్మికుల ఆవేదన**

- ○ గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న సరోజినీ ఏజెన్సీ కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలి..
- ○ విధుల్లోకి తీసుకోవాలి
- ○ న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తాం..
- ○ సరోజినీ ఏజెన్సీ కార్మికులు..



**గంభీరావుపేట ఏప్రిల్ 07(జనంసాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో సరోజినీ ఏజెన్సీ కాంట్రాక్ట్ బేసిక్ కింద 12 మంది కార్మికులను గత నాలుగు సంవత్సరాల క్రితం పనిలోకి తీసుకొని వారిని ఇలాంటి సమాచారం ఇవ్వకుండా ఆరుగురిని శానిటేషన్ కార్మికులను విధుల నుండి తొలగించారని ఏజెన్సీ కార్మికులు వాపోయారు, పనిచేసే వ్యక్తుల్ని ఇలాంటి నోటీసులు ఇవ్వకుండా ఎలా తీసివేశారు. సరోజినీ కాంట్రాక్ట్ అడగక గవర్నమెంట్ ఆరుగురిని తీసుకోవాలని తెలిపారు. అందుకే ఆరుగురిని వీటి నుండి తొలగించామని తెలిపారు. వారు వెంటనే జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు మాకు హాస్పిటల్లో పని కల్పించాలని ఆసుపత్రి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత మండల వైద్యాధికారి సృజన్ కుమార్ వివరణ కోరగా శానిటేషన్ సిబ్బంది తో మాకు ఎలాంటి సంబంధం లేదని సరోజిని కాంట్రాక్టర్ కు సంబంధిం చిందనిబి తెలిపారు గతంలో 30 పడకల ఆసుపత్రికి శానిటేషన్ కింద పన్నెండు మందిని వీధుల్లోకి తీసుకోగా అందులో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు 15 పడగల ఆసుపత్రిగా ఉండడం 30 పడకలు రద్దు కావడంతో ఆరుగురిని తీసుకోవాలని కాంట్రాక్టర్ కు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వగా ఆరుగురిని వీధుల్లోకి రావాలని తెలుపగా మిగతా ఆరుగురిని విధుల్లో తీసేసినట్లు తెలిపారు . ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి సరోజిని కాంట్రాక్ట్ కింద 12 మందిని శానిటేషన్ కింద విధుల్లోకి తీసుకొని గంభీరావుపేట వాస్తవ్యులుగా ముగ్గురిని తీసుకోగా 9 మంది చుట్టుపక్క గ్రామాల నుండి విధుల్లో కాంట్రాక్టర్ తీసుకున్నాడని. గ్రామానికి సంబంధించిన ఆ ముగ్గురు వ్యక్తులను తీసేయడానికి ఏమిటని కాంట్రాక్టర్ను కార్మికులు నిలదీశారు అలాగే గత పది నెలల వేతనాలు ఇవ్వలేదని అన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ మాకు విధుల్లోకి తీసుకొని పది నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ ఈ కార్యక్రమంలో సంబంధిత కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

- సీజన్ లో లభించే పండ్లు, తాజా కూరగాయలు తీసుకోవాలి
- ఖర్జూర, మిల్లెట్స్, పెరుగు, బాదం లాంటి ఆహార పదార్థాలను చేర్చుకోవాలి
- డాక్టర్ కే ప్రమోద్ కుమార్. (డి. ఎం అండ్ ఎచ్ ఓ)





**పెద్దపల్లి,ఏప్రిల్ 07(జనంసాక్షి) :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవంను పురస్కరించుకొని ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లాకేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మన చేతిలోనే ఉంది అని తెలిపారు. మంచి జీవనశైలిని, ఆహారపు అలవాట్లను అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని అన్నారు. దైనందిన జీవితంలో సీజన్ లో లభించే తాజా కూరగాయలు, పండ్లు, మిల్లెట్స్, పెరుగు లాంటి ఆహారంతో పాటు అదనంగా ఖర్జూర, బాదం లాంటి పదార్థాలను చేర్చుకోవాలని అన్నారు. ఉప్పు, చక్కెర లాంటి పదార్థాలను మితంగా తీసుకోవాలి అని అన్నారు. ప్రతిరోజు ఒక 30 నిమిషాలు ఏదో ఒక వ్యాయామం అంటే నడక లాంటివి అవలంబించాలి అన్నారు. బయటి ఆహార పదార్థాలు, జంక్ ఫుడ్స్ , శీతల పానీయాలు తీసుకోకూడదని అన్నారు. నీరు ఎక్కువగా తాగాలి అని పొగాకు ఉత్పత్తులు అయిన, సిగరెట్, బీడీ, తంబాకు లాంటివి వాడకూడదు అని అన్నారు. హెచ్.పి. వి. వ్యాక్సిన్ ను 14 నుండి 15 సంవత్సరంల బాలికలకు వేయించడం వలన గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ రాకుండా నివారించవచ్చు అన్నారు. సొంతంగా మందులు వాడకుండా డాక్టర్లు సూచించిన మందులను మాత్రమే సక్రమమైన డోసులలో వాడాలి అని అన్నారు. అదేవిధంగా జిల్లా ప్రధాన ఆసుపత్రి, పెద్దపల్లి యందు చాలా రకాల స్పెషలిస్ట్ ఆరోగ్య సేవలు ప్రైవేట్ ఆసుపత్రు లకు దీటుగా అందించు చున్నందున ప్రజలు ఇచ్చట సేవలు పొందాలని అన్నారు. గర్భిణీ స్త్రీలకు అన్ని రకాల డాక్టర్ పరీక్షలు, రక్త పరీక్షలు, స్కానింగ్ లు ఉచితంగా అందించడం జరుగుతుంది అని తెలిపారు.. అందుకే గర్భిణీ స్త్రీలు ప్రసవాల కొరకు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రులకు ప్రసూతి కొరకు రావాలని తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, అనవసర ఖర్చును తగ్గించుకోవచ్చని అన్నారు. ఇచ్చట అప్పుడే పుట్టిన పిల్లలకు చిన్నపిల్లల డాక్టర్ల సేవలతో పాటు వారికి వ్యాధి నిరోధక టీకాలు అందించబడును అని అన్నారు. టీ హబ్ ద్వారా వివిధ నిర్ధారణ పరీక్షలు కూడా నిర్వహించుచున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి, డాక్టర్ బి శ్రీరాములు, ఆర్ ఎం ఓ డాక్టర్ విజయ్, వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీ భవాని, నర్సింగ్ సూపరింటెంట్ జమున, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు, డి పి ఎం ఓ రమేష్, ఎస్ యు ఓ రవీందర్ ఇతర నర్సింగ్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# పెద్దపల్లి వాసవి స్కూల్‌లో రామ్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం




**పెద్దపల్లి,ఏప్రిల్ 07(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణం భూమ్‌నగర్‌లోని వాసవి స్కూల్ లో మంగళవారం రామ్ డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు .ఈ శిబిరంలో విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, దంత ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ బాకం రామ్ మూర్తి మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే దంత ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ఎంతో ముఖ్యమని తెలిపారు. రోజూ రెండు సార్లు పళ్లను శుభ్రం చేసుకోవడం, తీపి పదార్థాలను తగ్గించడం వంటి మంచి అలవాట్లు అలవరుచుకోవాలని సూచించారు. పిల్లలు నేర్చుకున్న ఈ అలవాట్లను తమ తల్లిదండ్రులకు కూడా తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కావ్య పాల్గొని విద్యార్థులకు పలు సందేశాలు ఇచ్చారు. వాసవి స్కూల్ చైర్మన్ పాంపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఇలాంటి శిబిరాలను నిర్వహించడం పాఠశాల యొక్క బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. అనంతరం రామ్ డెంటల్ హాస్పిటల్ వైద్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు కు ఘనంగా సన్మానం చేసి శ్రీకృష్ణుని ప్రతిమ అందించిన యాదవులు

**పెద్దపల్లి,ఏప్రిల్ 07(జనంసాక్షి) :** అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వ విప్ గా నియామకమైన సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు కి అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శ్రీకృష్ణుని ప్రతిమను అందించిన జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేని రాజేందర్ యాదవ్, ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్, రాష్ట్ర నాయకులు పెగడ రమేష్ యాదవ్, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజకొమురయ్య యాదవ్, గజనవేన సదయ్య యాదవ్, సామ తిరుపతి యాదవ్,తాత రాజు యాదవ్, బత్తిని లక్ష్మణ్ యాదవ్, సంతోష్ యాదవ్, నక్కల కొమురయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# మే నుంచి మద్యం ధరల మోత

- ○ 12 నుండి 15 శాతం పెరిగే అవకాశం!
- ○ మద్యం ధరలు పెంపు..



**ముస్తాబాద్ ఏప్రిల్ 07 (జనంసాక్షి):** అక్కడెక్కడో పశ్చిమ మాసియాలో జరుగు తున్న యుద్ధం ప్రభావం తెలంగాణ రాష్ట్రంలోని మద్యం ప్రియులపై ధరల ప్రభావం పడనుంది, వారి జేబులకు చిల్లు పడే అవ కాశాలు కనిపిస్తున్నాయి. మద్యం, బీర్ల ధరలు మే నెలలో పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతర్జాతీయ పరిస్థితులు, స్థానిక ఉత్పత్తి సమస్యలు కలిసి ధరపెంపుకు దారితీస్తున్నాయి. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం నేరుగా మద్యం పరిశ్రమపై పడుతోంది. ముఖ్యంగా సహజ వాయువు సరఫరాలో అంతరాయం ఏర్పడటంతో గాజు సీసాల తయారీ తీవ్రంగా దెబ్బతింది. దీంతో సీసాల కొరత పెరిగి, తయారీ ఖర్చులు బాగా పెరిగాయి. దేశవ్యాప్తంగా గాజు సీసాల ఉత్పత్తి చాలా తగ్గినట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. కొన్ని యూనిట్లు పూర్తిగా మూతపడగా, మరికొన్ని ఉత్పత్తిని తగ్గించుకోవాల్సి వచ్చింది. ఫలితంగా ఖాళీ సీసాల ధరలు కూడా పెరిగి కంపెనీలపై అదనపు భారం పడుతోంది. ఇక రాష్ట్రంలో మద్యం ధరల సమీక్ష గడువు పూర్తవ్వడం మరో కీలక కారణంగా మారింది. గతసారి 2023 మేలో ధరలు సవరించగా, ప్రస్తుతం కొత్త రివ్యూకు సమయం దాటిపోయింది. దీంతో ధరల పెంపు దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. తయారీ సంస్థలు ఇప్పటికే ప్రభుత్వాన్ని సంప్రదించి 12 నుంచి 15 శాతం వరకు ధరలు పెంచాలని కోరాయి. పెరిగిన ఉత్పత్తి వ్యయాన్ని తాము భరించ లేమని స్పష్టం చేస్తున్నా యి. దీనిపై ప్రభుత్వం కూడా సానుకూలంగా ఆలోచిస్తున్నట్లు సమా చారం. ధరల పెంపుపై నిర్ణయం తీసుకునే ముందు ప్రభుత్వం జ్యుడీషియల్ కమిటీని నియమించింది. రిటైర్డ్ జడ్జి నేతృత్వంలో ఈ కమిటీ పరిస్థితులను సమగ్రంగా విశ్లేషి స్తోంది. కమిటీ నివేదిక ఆధారంగా మేలో కొత్త ధరలు ప్రకటిం చే అవకాశం ఉంది. మద్యం ధరలను స్లాబ్ విధానంలో పెంచే ప్రణాళికపై కూడా చర్చ జరుగుతోంది. బాటిల్ పరిమాణం, బ్రాండ్ కేటగిరీ, ధర శ్రేణు లను ఆధారంగా చేసుకుని విభజించి పెంపు అమలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీర్ల విషయంలో పరిస్థితి మరింత క్లిష్టంగా మారే సూచనలు ఉన్నాయి. ఇప్పటికే ధరలు పెరిగి నప్పటికీ, ప్రస్తుతం క్యాన్ల ధరలు పెరగడం, వేసవిలో డిమాండ్ అధికం కావడం వల్ల మరోసారి ధరలు పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# పారమిత విద్యాసంస్థలలో విద్యార్థుల సృజనాత్మకతకు పట్టం

❑ఘనంగా ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ అవార్డుల ప్రధానోత్సవం

❑ముఖ్య అతిథిగా హాజరైన పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద్ రావు

**కరీంనగర్, ఏప్రిల్ 07(జనంసాక్షి) :** స్థానిక అల్గునూర్ లోని పారమిత వరల్డ్ స్కూల్ లో 2025 - 26 విద్యాసంవత్సరానికి గాను ప్రతిష్టాత్మకమైన 'ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసనం (పి.బి.ఎల్) అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాజెక్ట్ ఆధారిత అభ్యసనం (పి.బి.ఎల్) అనేది పారమిత పాఠశాలల్లో అమలు చేయబడుతున్న ఒక సంవత్సరం పాటు కొనసాగే పూర్తిస్థాయి, సమగ్రమైన, వినూత్నమైన, బాలల కేంద్రీకృత, పరిశోధన ఆధారిత పాఠ్యప్రణాళిక. అర్థవంతమైన అభ్యసనం ద్వారా పిల్లలను తీర్చిదిద్దడంలో ఇది అత్యంత ముఖ్యమైన రంగాలలో ఒకటి, పారమిత పాఠశాలలు తమ వార్షిక పి.బి.ఎల్. అవార్డుల ప్రధానోత్సవాన్ని మంగళవారం రోజు నిర్వహించి విజేతలను సత్కరించారు. పి.బి.యల్. ఫైనల్ ఎగ్జిబిషన్‌లో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు 200 మంది విద్యార్థులతో కూడిన 80 ఉత్తమ ఇన్నోవేటివ్ గ్రూప్ల ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయని, పరిశోధన, సామాజిక శాస్త్రాల అనుసంధానం, సేకరణ వంటి వివిధ విభాగాల్లో ఈ ప్రాజెక్టులు విద్యార్థుల నైపుణ్యాలను, జ్ఞానాన్ని, ప్రతిభను చాటి చెప్పాయి. ప్రముఖ విద్యాసంస్థల నుండి వచ్చిన ప్రొఫెసర్ల బృందం ఈ ప్రాజెక్టులను మూల్యాంకనం చేసింది.




ప్రతి తరగతి నుండి మొదటి మూడు ప్రాజెక్టులను మొత్తం 60 మంది విద్యార్థులతో కూడిన 12 ప్రాజెక్టులను వారి సృజనాత్మక విధానం, అత్యుత్తమ పనితీరు, వినూత్న పరిష్కారాల ఆధారంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాద్ రావు విజేతలకు అవార్డులు, సర్టిఫికేట్లు అందజేశారు. ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ ద్వారా పారమిత పాఠశాల తమ విద్యార్థులకు పరిశోధన ఆధారిత విద్యను అందిస్తోందని, ఇది ప్రస్తుత సామాజిక సవాళ్లకు వినూత్నమైన పరిష్కారాలను కనుగొనడానికి వారిని సిద్ధం చేస్తుందని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్ట్ ఆధారిత అభ్యాసన ద్వారా గత 10 సంవత్సరాలుగా దాదాపు 30 వేలకు పైగా విద్యార్థులు, 500 కు పైగా ఉపాధ్యాయులు ప్రయోజనం పొందారని పి.బి.ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, ప్రాచీ, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, హనుమంత రావు, ప్రధానోపాధ్యాయులు శ్రీకర్, బాలాజీ, ప్రశాంత్, గోపీకృష్ణ, పి.బి.ఎల్ హెడ్ లలిత్ మోహన్ సాహు, పి.బి.ఎల్ సమన్వయకర్తలు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రోడ్ ప్రమాదం లో ఆటో డ్రైవర్ మృతి

❍ ఆటోను ఢీకొన్న కారు..

❍ గోదావరిఖని డిగ్రీ కళాశాల రాజీవ్ రహదారి పై ప్రమాదం..



**గోదావరిఖని, జనంసాక్షి :** గోదావరిఖని నగర శివారులోని డిగ్రీ కళాశాల రాజీవ్ రహదారి పై మంగళ వారం తెల్లవారుజామున ఆటో ని కార్ ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ ఎండి ఇస్మాయిల్ (40) రోడ్ పై డివైడర్ ను ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు.వన్ టౌన్ పోలీస్ ల కథనం ప్రకారం..మంగళ వారం తెల్లవారు జామున రామగుండం ముబారక్ నగర్ కు చెందిన ఎండి.ఇస్మాయిల్ తన ఆటో లో ఎన్టీపీసీ నుంచి గోదావరిఖని బస్టాండ్ వైపు బిజిలీ రాధ అనే ప్రభుత్వ ఉపాధ్యాయురాలి తో వస్తున్న క్రమంలో కళ్యాణ్ నగర్ కు చెందిన బొంకూరి పవన్ కుమార్ హైదరాబాద్ కు తన మిత్రులైన చిరంజీవి ,రాజేష్ తో స్విఫ్ట్ డిసైర్ కార్ లో వెళ్లి వస్తూ .డిగ్రీ కళాశాల ఎదురుగుండా వెళ్తున్న ఆటో ను వెనకవైపు నుంచి వచ్చి ఢీకొట్టాడు.దీంతో ఆటో,కారు రెండు రహదారి పై బోల్తా పడ్డాయి.దీంతో ఆటో నడుపుతున్న ఇస్మాయిల్ ఎగిరి కిందపడి తన తల రోడ్ పక్కన గల డివైడర్ కు తాకింది.దీంతో తీవ్ర రక్త గాయాలతో ఇస్మాయిల్ అక్కడికక్కడ మృతి చెందగా,ఆటో లో ప్రయాణిస్తున్న బిజీలి రాధ అనే ప్రభుత్వ ఉద్యోగిరాలికి తలకు గాయాలు కాగా మెరుగైన చికిత్స నిమిత్తం కరీంనగర్ కు తరలించారు.కార్ లో ప్రయాణిస్తున్న పవన్ కుమార్ చిరంజీవి రాజేష్ లకు స్వల్ప గాయాల తో బయట పడ్డారు.మృతి చెందిన ఇస్మాయిల్ కు భార్య ,ఇద్దరు కూతుర్లు ఉండగా ..మృతిని సోదరుడు ఎండీ.ఇబ్రహీం ఇచ్చిన పిర్యాదు మేరకు వన్ టౌన్ సీఐ ఇంద్రసేన రెడ్డి పవన్ కుమార్ పై కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కలెక్టర్ చేతులమీదుగా రూ. 30 లక్షల పరిహారం అందజేత..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్జీ-1 విభాగంలో అవుట్‌సోర్సింగ్ స్కావెంజర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు అకాల మరణం చెందిన టాగూర్ సునీల్ కుటుంబ సభ్యులకు మంగళవారం పరిహారం అందజేశారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా సునీల్ కుటుంబ సభ్యులకు రూ. 30 లక్షల రూపాయల ఫిక్సడ్ డిపాజిట్ (ఎఫ్ డి ఆర్) పత్రాలను అందజేశారు.?కోర్టు ఉత్తర్వుల మేరకు మొత్తం పరిహారం 30 లక్షల రూపాయలను కుటుంబ సభ్యుల పేరిట ఈ క్రింది విధంగా పంపిణీ చేశారు:?టాగూర్ కలవతి (మృతుని తల్లి): రూ. 7.50 లక్షలు?టాగూర్ దీక్షిత (కుమార్తె): రూ. 11.25 లక్షలు?టాగూర్ అంకిత్ (కుమారుడు): రూ. 11.25 లక్షలు?పెద్దపల్లి కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 జనరల్ మేనేజర్ డి. లలిత్ కుమార్, సింగరేణి పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, సీనియర్ పివో శ్రావణ్ కుమార్, మరియు రెవెన్యూ శాఖ అధికారులు కుమారస్వామి, భాధిత కుటుంబ సభ్యులు వారి భార్య సంజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాధితుడి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను కలిసిన డంప్ యార్డ్ జేపీసీ ,మున్సిపల్ పాలకవర్గం

- డంప్ యార్డ్ తరలింపునకు కృషి చేయాలని కోరిన నాయకులు

- ఇప్పటికే ప్రణవ్ ద్వారా తన దృష్టికి వచ్చిందని మంత్రి వెల్లడి

- సానుకూలంగా స్పందించిన జిల్లా ఇంచార్జి మంత్రి

**హుజురాబాద్, ఏప్రిల్ 7 (జనం సాక్షి ) :** వెస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ద్వారా హుజురాబాద్ ప్రాంతం తీవ్రంగా నష్టపోతుందని, ప్రజల ఆరోగ్యమే కాకుండా సారవంతమైన నేల కలిగిన హుజూరాబాద్, సిర్సపల్లి ప్రాంతం కాలుష్య కోరల్లో చిక్కుకుంటదని హుజూరాబాద్ డంప్ యార్డ్ జేపీసీ నాయకులు, హుజూరాబాద్ మున్సిపల్ పాలకవర్గం అన్నారు. మంగళవారం సెక్రటేరియట్ లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చాంబర్ లో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు, పాలకవర్గం, మున్సిపల్ పరిధిలోని నాయకులతో మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై ఇప్పటికే మున్సిపల్ పాలకవర్గం ఈ డంప్ యార్డును వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారని ఆ విషయాన్ని మంత్రికి వివరించారు. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ వేరే చోటుకు తరలించాలని, ఈ ప్రాంత భవిష్యత్ దృష్టిలో ఉంచుకొని సానుకూల ప్రకటన చేయాలని జేపిసి నాయకులు కోరగా సానుకూలంగా స్పందించిన మంత్రి ఇప్పటికే ఈ విషయాన్ని ప్రణవ్ నా దృష్టికి తీసుకువచ్చాడని తప్పకుండా ముఖ్యమంత్రితో మాట్లాడి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు, జేఏసీ నాయకులు, కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు, మున్సిపల్ పరిధి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాలకు అండగా ఉంటుంది

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 (జనంసాక్షి)** ప్రజా ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వేములవాడ రూరల్ పరిధిలో 40 కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, పట్టణ,అర్బన్ పరిధిలో 126 కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను అర్బన్ పరిధిలోని 13 లక్షల 60 వేల విలువ గల 43 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాలకు అండగా ఉన్నారన్నారు.దేశంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోటి 15 లక్షల మంది రేషన్ కార్డు ఉన్న లబ్ధిదారులకు త్వరలో 5 లక్షల జీవిత బీమా కల్పించనున్నామన్నారు. రైతులకు ఏకకాలంలో రూ 2 లక్షల వరకు రుణమాఫీ చేశామన్నారు.ప్రజా ప్రభుత్వంలో నూతన రేషన్ కార్డు ఇస్తున్నామన్నారు. రూ 14, 600 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నామని, రాజన్న ఆలయం నుంచి తిప్పాపూర్ బస్సు స్టాండ్ వరకు రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయన్నారు. రాష్ట్రంలో పేద ధనిక లేకుండా రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.కానీ కొందరు ఇలాంటి మంచి పనిని చూసి ఓర్చుకోలేక సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ పోతున్నారని మరి మీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యాన్ని ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారూ. లబ్ధిదారులతో కలిసి భోజనం చేసిన సందర్భంలో వారు చెబుతున్న మాటలు ఎంతో సంతోషాన్ని ఇస్తున్నాయన్నారు.పేద ప్రజల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారానే సాధ్యమన్నారు. గతంలో ఇందిరాగాంధీ ప్రారంభించిన పథకాలు నేటికీ కొనసాగుతుందని, పేద ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్ల రూపంలో నెరవేరుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కులం మతం ప్రాంతం చూడకుండా పార్టీలకతీతంగా నిజమైన అర్హులకు మంజూరు చేసినట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మాత్రమే 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో త్వరలో అల్పాహార పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవితం బీమా పథకం,మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ వరకు విస్తరణ, ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగ విద్యార్థులకు మోటరైజ్డ్ వాహనాలు అందజేయనున్నదన్నారు. వేములవాడను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. వేములవాడ అభివృద్ధికి ప్రత్యేక నిధులు తెచ్చి వేగంగా విస్తరిస్తున్న పట్టణానికి అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామని విప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, తహసిల్దార్ జయంత్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,కౌన్సిలర్లు,రెవెన్యూ సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

# ప్రతినెలా 100కు పైగా ఫోన్ల రికవరీ

● ఈ ఏడాది ఇప్పటివరకు,61 లక్షల విలువైన 384 ఫోన్లు స్వాధీనం ●గడిచిన 30 రోజుల్లోనే 21 లక్షల విలువైన 134 మొబైల్స్ రికవరీ చేసిన ప్రత్యేక బృందం ●ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 4665 మొబైల్ ఫోన్లను గుర్తించి, రూ.7.46 కోట్ల విలువైన ఫోన్లు బాధితులకు అప్పగించిన కామారెడ్డి పోలీసులు ●మీ ఫోన్ పోయిందా ఆందోళన వద్దు సీఈఐఆర్ పోర్టల్‌తో తిరిగి పొందండి ●బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు:జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 7 (జనంసాక్షి)** సెల్ ఫోన్ పోయినా లేదా చోరీకి గురైనా ఆందోళన అవసరం లేదని, సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,తెలిపారు.ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాకుండా, అందులో బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు మరియు కీలకమైన డేటా కూడా ఉంటాయని ఎస్పీ తెలిపారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందన్నారు.ఈ నేపథ్యంలో ఇన్‌స్పెక్టర్ జె. నరేష్ పర్యవేక్షణలో ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రతి నెల సగటున 100కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోందన్నారు. గణాంకాలను వెల్లడిస్తూ, గత ఏడాదిలోనే సుమారు 3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని తెలిపారు. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 30 రోజుల్లో 21లక్షల విలువైన 134 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందన్నారు.అలాగే సి ఈ ఐ ఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 4665 మొబైల్ ఫోన్లను గుర్తించి, సుమారు 7.46 కోట్ల విలువైన మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అప్పగించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని అభినందించారు.చివరగా, మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, సిమ్ కార్డును బ్లాక్ చేసి లిలిలి.ఇవతితీ.ఐనీల.తిని వెబ్‌సైట్‌లో ఫోన్ ఐ ఎం ఈ ఐ నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. మొబైల్ ద్వారానే సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున గుర్తుతెలియని లింకులు మరియు కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న ధృవపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు ఫోన్ 8712686114 ని సంప్రదించి తమ మొబైల్ ఫోన్లను పొందవచ్చని తెలిపారు.

## ప్రభుత్వ స్థలాల పరశీలన..

### పేద ప్రజల సొంతింటి కలను సహకారం చేయడం కోసమే:ఎమ్మెల్యే

జనంసాక్షి..తిమ్మాపూర్

కరీంనగర్ జిల్లా,తిమ్మాపూర్ మండలంలోని అల్గునూరు,నల్లగొండ గ్రామాల్లోగల ప్రభుత్వ స్థలాలను మంగళవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తో పాటుగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరిశీలించారు.అల్గునూరు గ్రామంలో 4 ఎకరాలు,నల్లగొండలో 2-10 ఎకరాల ప్రభుత్వ స్థలలాను పరిశీలించారు.నీవేశ స్థలాలు లేని నిరుపేద కుటుంబాలకు ఇంటి స్థలాలు ఇప్పించడమే కాకుండా వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ఈ స్థలాల పరిశీలన చేశామని అలాగే ఈ గ్రామాల్లో అనువైన ప్రదేశాల్లో ఉన్న ప్రభుత్వ స్థలాలను నిరుపేదలకు ఇచ్చేందుకు వీలుగా తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,కలెక్టర్ ని కోరారు.దీనిపై స్పందించిన కలెక్టర్ అసైన్ మెంట్ కమిటీ ఆమోదం మేరకు సత్వర చర్యలు తీసుకుంటామని,అలాగే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి అనుమతులు పొందేలా చూస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్,నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్,కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్,తిమ్మాపూర్ తహశీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బండారి రమేశ్,పార్టీ నాయకులు ఎ.రమేశ్ యాదవ్,గోపు మల్లారెడ్డి,కంది లక్ష్మీనారాయణ రెడ్డి,కంది అశోక్ రెడ్డి,చిందం కిష్టయ్య,పి.శ్రీకాంత్, నాగేందర్,తాళ్లపల్లి శ్రీనివాస్ రావు,నల్లగొండ సర్పంచ్ మారుతితోపాటు పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.





## మానకొండూర్ రోడ్లకు మహర్దశ

### రహదారుల దుస్థితి పై కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే కవ్వంపల్లి పరిశీలన

**కరీంనగర్ బ్యూరో /మానకొండూర్, ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** మాన కొండూరు మండల కేంద్రం నుంచి శ్రీనివాస్ నగర్ మీదుగా జగ్గయ్యపల్లి, లింగాపూర్, వెల్ది, లక్ష్మీపూర్, వేగురు పల్లి గ్రామాలకు వెళ్లే రోడ్డు అధ్వాన్నంగా మారిందని, ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని ఉద్దేశంతో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి ఈ మార్గంలో పర్యటించి రోడ్ల దుస్థితిని పరిశీలించారు. మార్గమధ్యంలో దెబ్బతిన్న రోడ్లను, ప్రమాదకరంగా మారిన కల్వర్టులు, వంతెనలను వారు పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... రోడ్ల పరిస్థితి మరింత అధ్వాన్నంగా మారడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు సానుకూలంగా స్పందిస్తూ రోడ్ల పరిశీలనకు వచ్చారన్నారు. రోడ్ల దుస్థితిని ప్రత్యక్షంగా చూడటం వల్ల జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సమస్య తీవ్రతను గుర్తించి సమస్య నివారణకు సానుకూలత వ్యక్తం చేశారన్నారు. ఫలితంగా త్వరలోనే ఈ మార్గంలో కొత్త రోడ్లు వేసే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. దీంతో ఈ రోడ్లకు మహర్దశ పట్టే యోగం ఉందన్నారు. త్వరలోనే కొత్త రోడ్డు వేసేందుకు ప్రభుత్వపరంగా అనుమతి లభిస్తుందనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, కరీంనగర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్, మానకొండూర్ తహశీల్దార్ విజయ్ కుమార్, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మ్రిరి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ తిరుమల్, పార్టీ నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, మడుపు ప్రేమ్ కుమార్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, పెంచాల కిషన్ రెడ్డి, బుర్ర శ్రీకాంత్, గుజ్జ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఫారెస్ట్ సిబ్బందిపై దాడి చేసిన ఘటనలో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు**

**కథలాపూర్, ఏప్రిల్ 7(జనంసాక్షి)**

కథలాపూర్ మండలంలోని చింతకుంట బీట్ పరిధిలోని విధులు నిర్వహిస్తున్న బీట్ ఆఫీసర్ మరియు వాచర్ రాజరాంతండా సమీపంలోని రిజర్వు ఫారెస్ట్ ప్రాంతంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అడవి ప్రాంతంలోనికి అక్రమంగా ప్రవేశించి కొంతమంది వ్యక్తులు చదును చేస్తూ ఉంటే ఎందుకు ఇలా అటవీ భూమిని చదును చేస్తున్నారని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అడగగా వారు అతని విధులకు అడ్డుపడి తనపై మరియు వాచర్ పై దాడి చేసి కొట్టి గాయపరిచినారని ఫిర్యాదు ఇవ్వగా అట్టి వ్యక్తులైన బానోతు రాము మరియు భూక్య రాజేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలాపూర్ ఎస్సై రవి కిరణ్ తెలియజేశారు.

## పశ్చిమ బెంగాల్ లోని చుంచురా నియోజకవర్గ కాంగ్రెస్ అబ్జర్వర్ గా సిరాజ్ హుస్సేన్



**కరీంనగర్ బ్యూరో ఏప్రిల్ 07 (జనంసాక్షి) :** పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని చుంచురా అసెంబ్లీ నియోజకవర్గానికి కాంగ్రెస్ అబ్జర్వర్ గా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ హుస్సేన్ నియమితు లయ్యారు. ఈ మేరకు మంగళవారం ఏఐసీసీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్, రాజ్యసభ సభ్యుడు ఇమ్రాన్ ప్రతాప్ గర్హి ఉత్తర్వులు జారీ చేశారు. అబ్జర్వర్లు తక్షణం వెళ్లి అసెంబ్లీ నియోజకవర్గంలో నాయకులతో సమన్వయం చేసుకొని కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సిరాజు హుస్సేన్ మాట్లాడుతూ... అధిష్టానం తన సేవలను గుర్తించి ఈ అవకాశం కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి చుంచురా నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తామన్నారు. చుంచురా నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ అవకాశం కల్పించిన అధిష్టానం పెద్దలకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, సీనియర్ నాయకులు అందరికీ పేరుపేరునా సిరాజు హుస్సేన్ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి నాయకులు సస్పెండ్





**గన్నేరువరం, ఏప్రిల్ 07 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ, నష్టం చేస్తున్న గన్నేరువరం మండలం పారువెల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చెక్కిళ్ల తిరుపతి గౌడ్, బోడ నరసింహారెడ్డి లను మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఇద్దరికీ ఎలాంటి సంబంధం లేదని గన్నేరువరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రేషన్ బియ్యం అక్రమ రవాణా యువకుడి అరెస్టు

**బోయినపల్లి, ఏప్రిల్ 07 (జనం సాక్షి)**

పేదల బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ అక్రమంగా తరలిస్తున్న ఓ యువకుడిని బోయినపల్లి పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. వేములవాడ మండలం నాంపల్లి గ్రామానికి చెందిన బతుల అంజయ్య (24) కొంతకాలంగా పౌరసరఫరాల బియ్యాన్ని సేకరించి విక్రయిస్తున్నాడు. కొనరావుపేట మండలం బావుసాయిపేట స్వగ్రామమైన అంజయ్య బోయినపల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో తిరుగుతూ లబ్ధిదారుల నుంచి తక్కువ ధరకు పీడీఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసేవాడు. మంగళవారం సుమారు రెండు క్వింటాళ్ల బియ్యాన్ని ద్విచక్ర వాహనంపై తరలిస్తుండగా, కొదురుపాక బ్రిడ్జి వద్ద పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో పట్టుబడిన అంజయ్య నుంచి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై ఎన్. రమాకాంత్ తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.